



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం, 03 జనవరి 2024 | 10 పేజీలు


## అర్హులందరికీ ప్రజాపాలన సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు





### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కార్యచరణ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుఫారములు సంబంధిత అధికారుల ద్వారా అందించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి వార్డు / గ్రామ సభ వద్దకు రావాలని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు అందజేయాలని తెలిపారు.తరువాయి... 2లో

## సమిష్టిగా పనిచేసి జిల్లాలో అభివృద్ధి చేద్దాం

### - జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 జనవరి సూర్య మేజర్ న్యూస్**
జిల్లా అధికార యాత్ర అందరం సమిష్టిగా పనిచేసి జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేద్దామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అంకితభావంతో సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కదం సురేష్, ఏ. డి. సోమేశ్వర్, డి ఎస్ ఓ తారామణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆసిఫాబాద్ సబ్ జైలర్ ప్రేమ్ కుమార్, వసతి గృహాల సంక్షేమాధికారులు, టి ఎన్ జి ఓస్ అధ్యక్ష కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభయహస్తం దరఖాస్తులను పరిశీలించిన

### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

నిర్మల్ ప్రతినిధి,జనవరి02,సూర్య మేజర్ న్యూస్
ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మంగళవారం వివిధ వార్డులలో,గ్రామాలలో పర్యటించి దరఖాస్తుల స్వీకరణ,ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో ఆరు గ్యారంటీలను అమలు పరచడానికి అర్హులైన ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ లో ఎలాంటి అలసత్వం వహించకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలతో దరఖాస్తుల స్వీకరణను విజయవంతం చేయాలని అన్నారు.ఇంకా నాలుగు రోజుల వరకు కొనసాగుతుందని అర్హులైన వారు తప్పక దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.గ్రామాలలో,వార్డులలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణలో అన్ని సదుపాయాలు కల్పించాలని,త్రాగునీరు, కుర్చీలు, కౌంటర్ల వారిగా ఆన్ని సౌకర్యాలు కల్పించాలని ఆన్నారు.అనంతరం ఆయా కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలని, ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్కలు,ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్న తెలుసుకోవచ్చుని, ప్రతి కేంద్రంలో దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. రామ్ నగర్ పిహెచ్సిని తనిఖీ చేసి వైద్య సిబ్బంది అందరూ సకాలంలో హాజరు అవుతున్నారా, బయోమెట్రిక్ విధానం కొనసాగుతుందా అని అడిగి తెలుసుకొని స్టాక్ రూమ్ను పరిశీలించారు.ఈఎంపిఓ.లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## దరఖాస్తుదారులకు కాంగ్రెస్ సైనికుల సాయం

**ముధోల్, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**
ముధోల్ మండల కేంద్రంలోని అష్ట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునే ప్రజలకుకాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దరఖాస్తుదారులకు తమ వంతుగా సహాయాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ దరఖాస్తు ఫారం నింపరాని వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్, అనిల్, మోహన్, రమేష్, ముత్యం రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# విద్యార్థుల భవితకు పీటీఎం

- ★ ప్రతి నెల 3వ శనివారం 'పేరెంట్స్-టీచర్స్ మీటింగ్'
- ★ సమావేశాల్లో తల్లిదండ్రుల పాత్ర ఉండేలా నిర్ణయం
- ★ బడి, పిల్లల శ్రేయస్సే ముఖ్యోద్దేశం
- ★ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం విస్తృతం

**ఆదిలాబాద్ జనవరి 01 సూర్య మేజర్ న్యూస్**

పిల్లలకు కుటుంబమే మొదటి బడి తల్లిదండ్రులే తొలి గురువులు..వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకం.అందుకే తల్లిదండ్రులు అన్ని విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలి. పిల్లల నమోదు, హాజరు, డ్రాపౌట్‌లు, పాఠశాల నిర్వహణ తీరు, పాఠశాల అభివృద్ధి కార్యకలాపాలపై హెచ్ఎం, ఉపాధ్యాయులతో రెండు నెలలకోసారి స్కూల్ మేనేజ్‌మెంట్(ఎస్ఎంసీ) సమావేశాలు నిర్వహిస్తారు.అయితే చాలామంది తల్లిదండ్రులు ఈ వ్యవహారాల్లో









పాలుపంచుకోరు. ఈ నేపథ్యంలో వారి ప్రాతినిధ్యం విస్తృతం చేయడం, భాగస్వామ్యం చేయడం,పాఠశాలల శ్రేయస్సు కోసం వారి గొంతుక వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీతో పాటు ప్రతి నెల 3వ శనివారం పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం) నిర్వహిస్తున్నది.పాఠశాలల్లో అభివృద్ధి కార్యకలాపాలు, పాఠశాల నిర్వహణ, పాఠశాల పనితీరు తదితర వాటిని పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే ప్రతి రెండు నెలలకోసారి ఎస్ఎంసీ సమావేశాలను నిర్వహిస్తున్నది.ఈ కమిటీలో ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే ఉంటారు. ఇక నుంచి పాఠశాలల అభివృద్ధిలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల మూడవ శనివారం తప్పనిసరిగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు(పీటీఎం) నిర్వహిస్తున్నది.

### పీటీఎం నిర్వహించడం ఇలా..

ప్రతి నెల మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలి. ఒకవేళ ఆ రోజు సెలవుంటే 4వ శనివారం నిర్వహించాలి. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లిదండ్రులను సమావేశాలకు ఆహ్వానించాలి. విద్యార్థుల ప్రగతిని, వివిధ రంగాల్లో కనబరిచిన సామర్థ్యాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలి.

చర్చించాల్సిన అంశాలు..

### ప్రాథమిక పాఠశాలలో 'తొలిమెట్టు

అమలుపై, మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి, ఆంగ్ల మాధ్యమ బోధనపై అవగాహన కల్పించాలి. విద్యార్థుల హాజరు పెంపు కోసం తీసుకునే చర్యలు, వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై తల్లిదండ్రులతో చర్చించాలి.మధ్యాహ్న భోజన అమలుపై చర్చ జరుపాలి. సమావేశం జరిగే రోజు నో బ్యాగ్ డే, బాలసభ వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలు, అవకాశాలు, స్కాలర్‌షిప్‌ల వంటి విషయాలను వారికి తెలియజేయాలి.

### ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు...

సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముందుగా హెచ్ఎం సమావేశమై పీటీఎం సమావేశాలపై ప్రణాళిక తయా రుచేసుకోవాలి. సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు 100 మంది హాజరయ్యేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యు ల సహకారం తీసుకోవాలి. నెలవారీ ఎజెండా ప్రకారం చర్చ జరిపేలా చూడాలి. ప్రతి సమావేశంలో చేసిన తీర్మానాలను రిజిస్టర్‌లో నమోదు చేసి తదుపరి సమావేశంలో సమీక్షించాలి.

### ఉపాధ్యాయులు,అధికారుల బాధ్యతలు..

తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల బలాలు, బలహీనతలు తరగతులు, విషయాల వారీగా గుర్తించి ప్రొఫైల్స్ తయారు చేయాలి. విద్యార్థుల ప్రగతిని తెలుపుతూ పాఠశాలలో నిర్వహించే వివిధ రకాల పోటీ పరీక్షలు, ఇన్‌స్పైర్, ఎన్ఎంఎంఎస్, ఎన్‌టీఎస్ఈ, ఒలింపియాడ్స్, ఆన్‌లైన్ క్విజ్‌లు వంటి వాటి గురించి తెలియజేయాలి. విద్యార్థుల విద్యాపరమైన, సాంస్కృతిక, ఆరోగ్యం, మానసిక స్థితిగతులు, అభిరుచులు, వైఖరులు, అలవాట్లు మొదలైన వాటి గురించి చర్చ జరపాలి. అధికారులు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షిస్తూ తల్లిదండ్రుల సమావేశాలు కొన్నింటికి ప్రత్యక్షంగా హాజరుకావాలి. డీఆర్డీవో,మెప్మా, ఎస్‌హెచ్‌జీ వంటి వారి సహకారంతో సమావే శాలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలి.

## అర్హులందరికీ ప్రజాపాలన సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మొదటి పేజీ తరువాయి...



ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలు ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్కార్డు నకలు ప్రతి తప్పనిసరిగా జతపరచాలని, రేషన్కార్డు నకలు ప్రతి లేకున్నా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో గ్యారంటీల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు కొరకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా పరిష్కారానికి కృషి. ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 02 సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గ సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని రోల్ సావర్గాం గ్రామంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరురైన 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్న గ్రామాలను,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,అధికారంలోనే గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు.కానీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వ అరు గ్యారంటీగా పేరిట ప్రజకు ఇబ్బంది పెట్టడే తప్ప మరేమీ లేదు అని అన్నారు.గ్రామ ప్రజల సమస్యలను తమ దృష్టికి తెస్తే వాటి



పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే మంజూరైన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాల్లో మొట్టమొదటి భవనం పూర్తయిందన్నారు.నిధులు విడుదల కాకన్ను సర్పంచ్ కల్యాణి మహేందర్ జాదవ్ దృష్టి పెట్టి భవన నిర్మాణానికి కృషి చేసిందని అభినందించారు. శాలువతో ఎమ్మెల్యే సర్పంచ్ దంపతులకు ఘనంగా సన్మానించారు.మిగతా సర్పంచ్ లు కూడా తమ పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు.నిధుల విడుదలకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాథోడ్ సజన్,ఎంపీటీసీ పందరి,సర్పంచ్ పెంట వెంకట రమణ,రవిందర్ రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు,మండలనాయకులు,అధికారులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత జాగా ఉన్నవారికే ! ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- మలివిడతలో జాగా లేని వారికి ఇంటి స్థలాల పంపిణీ
- అమరుల కుటుంబాలకు మాత్రం త్వరలోనే ప్లాట్ల పంపిణీ
- ప్రజాపాలన కార్యక్రమంలో 'ఇందిరమ్మ' దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన పేదలను గుర్తించి పథకం కోసం ఎంపిక
- ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వనున్న సర్కారు
- లబ్ధిదారులు వెంటనే పనులు చేపట్టేలా ఏర్పాట్లు
- ఇళ్ల నిర్మాణ డిజైన్ విషయంలో మాత్రం పలు సందేహాలు
- ఇంటి స్థలాల పంపిణీ కోసం త్వరలోనే భూసేకరణ చేపట్టాలని నిర్ణయం








**ఆదిలాబాద్ జనవరి 01 సూర్య మేజర్ న్యూస్ :** పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తొలుత సొంత జాగా ఉన్న వారికి ఇళ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. సొంత స్థలం లేనివారికి పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు వంటివి ఆ తర్వాత చేపట్టాలని భావిస్తున్నట్టు సమాచారం. ఇంటి స్థలాల పంపిణీ కోసం భూమిని సేకరించేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

**ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేశాయి. ఇప్పు డు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో.. మళ్లీ ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. సొంత జాగా ఉన్న అర్హులైన పేదలకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చింది. జాగా లేని పేదలకు స్థలం పట్టాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి నిధులు ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఈనెల 28వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో తొలుత సొంత జాగా ఉన్న పేదలకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు చొప్పున నిధులు విడుదల చేసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

**తర్వాతే ఇంటి స్థలాల పంపిణీ..**

రాష్ట్రంలో సొంత జాగా లేని నిరుపేదలు లక్షల్లో ఉన్నారు. అలాంటి వారికి తొలుత ఇంటి స్థలం ఇచ్చి, అందులో వారు ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పేదలకు పంపిణీ కోసం భారీగా భూమిని సేకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ కోసం సమయం పట్టే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

**ఇళ్ల డిజైన్లపై కసరత్తు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మూడు నమూనాలను సిద్ధం చేస్తున్నట్టు ఇటీవల గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల చెప్పారు. అయితే నిర్ధారిత డిజైన్‌లో ఇళ్లను నిర్మించాలంటే..కాలనీల తరహాలో ఒకే చోట భూమిని సేకరించాల్సి ఉంటుంది. సొంత జాగా ఉన్నవారు నిర్మించుకునే ఇళ్లు నిర్ధారిత డిజైన్‌లో ఉండాలంటే ఇబ్బంది ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కొందరు ఉమ్మడి కుటుంబంగా ఒకే ఇంట్లో ఉంటున్నారు. అందులో పెళ్లిళ్లు అయినవారు కొత్తగా ఇళ్లకు దరఖాస్తు చేసుకునే వీలుంది. వారు ఉంటున్న ఇంటికి అనుకుని ఉండే ఖాళీస్థలాల్లో ఇళ్లను నిర్మించుకుంటారు. అలాంటి ఖాళీ స్థలం ఆకృతి, అధికారులు సిద్ధం చేసే డిజైన్ ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అనుకూలంగా ఉండకపోవచ్చనే సందేహాలు ఉన్నాయి. ఈ అంశంలో త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

**అమరుల కుటుంబాలకు ముందుగానే ప్లాట్లు.**

తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు 250 చదరపు గజాల చొప్పున ప్లాట్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అదే స్థలాల్లో వారికి ఇళ్లను కూడా నిర్మించి ఇవ్వనున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల్లో సొంత జాగా లేనివారికి పట్టాలు ఇచ్చేందుకు కాస్త సమయం తీసుకున్నా.. అమరుల కుటుంబాలకు మాత్రం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే జాబితా రూపకల్పన, భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది.

**ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించి**

2004–2014 మధ్య ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించి దాదాపు 19 లక్షల ఇళ్లను నిర్మించారు. మళ్లీ అధికారంలోకి వస్తే అదే తరహాలో ఇళ్లను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. గెలిచి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కసరత్తు ప్రారంభించింది.అయితే గత సర్కారు ఎన్నికల ముందు స్వీకరించిన గృహలక్ష్మి దరఖాస్తులను తిరస్కరించాలని ఇప్పటికే నిర్ణయించింది. దీంతో ఇందిరమ్మ ఇళ్ల కోసం మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలోనే పేదల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వాటిని పరిశీలించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు.

## కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కిర్గుల్ (బి) అమ్మాయి



**ముధోల్, జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండలంలోని కిర్గుల్ (బి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 7 తరగతి చదువుతున్న గ్రామానికి చెందిన ముత్యాల మనోరంజని లాతూర్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకుంది. మహారాష్ట్ర ప్రభుత్వ కబడ్డీ స్పోర్ట్స్ అకాడమీ లాతూర్ లో నిర్వహించిన కబడ్డీ పోటీలో ఫైనల్లో గెలిచి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కైవసం చేసుకున్నది. చిన్నప్పటినుండే ఆటల పట్ల మక్కువ చూపే మనోరంజని అమ్మ నాన్నలు సాయిబాబా, కరుణ వ్యవసాయ కూలి పనులు చేస్తూ చదివిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తెలంగాణతో పాటు మహారాష్ట్రలో జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొని తన ప్రతిభాను చాటింది. గత నెల డిసెంబర్ 31న లాతూర్ లో జరిగిన పోటీల్లో విజయం సాధించినందుకు మెమొంటో సర్టిఫికెట్ తో పాటు రూ. 5000 ప్రైజ్ మనీ కూడా దక్కించుకుంది. తన గ్రామాన్ని అదేవిధంగా పాఠశాల పేరును నిలబెట్టింది. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు మనోరంజనిని అభినందించారు. మరెన్నో అవార్డులు గెలిచుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, సంతోష్, నరేష్, నరేష్ కుమార్, నర్సారెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..తహసిల్దార్ ప్రవీణ్

**ఇంద్రవెల్లి,జనవరి 2,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రవెల్లి తహశీల్దార్ ప్రవీణ్ అన్నారు.మంగళవారం మండలంలోని డొంగర్ గావ్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించి ఆరు గ్యారంటీ దరఖాస్తు ఫారాలను ఎలా నింపాలో ప్రజలకు అవగాహనా కల్పిస్తూ వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదనంతరం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ రామచందర్,ఉప సర్పంచ్ శేషనారాయణ,పంచాయతీ కార్యదర్శి రాథోడ్ హితేష్,అగ్రికల్చర్ ఏవో మల్లేష్, గ్రామ పటేల్ పెందూర్ బాధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## అభయ హస్తం కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే

**భైంసా, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం హంపోలి(కె) గ్రామంలో కొనసాగుతున్న అభయ హస్తం - ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై అధికారుల పనితీరును పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా అర్హులకు దరఖాస్తులు ఇవ్వటంలో ఏవిధమైన అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని అధికారులను ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హంపోలి(కె) గ్రామ సర్పంచ్ ప్రసాద్ పటేల్, జెడ్పీటీసీ సోలంకి భీమ్ రావు, ఎంపీటీసీలు,బిజెపి నాయకులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



సూర్య



# ప్రజా పాలన ప్రజల కోసమే



**గుడిహత్నూర్: జనవరి 2 మేజర్ సూర్య న్యూస్**

సంక్షేమం అభివృద్ధి మెరుగైన పాలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అరుణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజల నుండి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ఎలా నింపాలో వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజల కోసమేనని కుటుంబ సభ్యులతో పాటు అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలు పొందేలా దరఖాస్తు దారులు ఆయా పథకాల ఎదురుగా టిక్ మార్క్ చేయాలని సూచించారు. ఈనెల ఆరు వరకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీత, జెడ్పిటిసి బ్రహ్మానంద్ ఎంపీఓ.లింగయ్య, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, పిఏస్సిఎస్ చైర్మ సంజీవ్ ముండే, గుడిహత్నూర్ ఉప సర్పంచ్ గజానంద్,తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే



**భైంసా,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం హాంపోలి(కె) గ్రామంలో కొనసాగుతున్న అభయ హస్తం - ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై అధికారుల పనితీరును పరిశీలించటం జరిగింది.ఈ సందర్భంగా అర్హులకు దరఖాస్తులు ఇవ్వటంలో ఏవిధమైన అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని అధికారులను ఆదేశించటం జరిగింది.ఈ కార్యక్రమంలో హాంపోలి(కె) గ్రామ సర్పంచ్ ప్రసాద్ పటేల్, జెడ్పీటీసీ సోలాంకి భీమ్ రావు, ఎంపీటీసీలు,బిజెపి నాయకులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన గ్రామపంచాయతీ కార్యదర్శులు



**భైంసా,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని మాటేగాం గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి, వానల్ పాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పంచాయతీరాజ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారిని అభినందనలు తెలియజేశామని అన్నారు.అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను మంత్రికి విన్నవించామని పేర్కొన్నారు.

# మాటేగాంలో ఘనంగా జరిగిన శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర

**భైంసా,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

బైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో అయోధ్య శ్రీరాముని తలంబ్రాల శోభాయాత్ర ఘనంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా శ్రీరాముని విగ్రహాన్ని పల్లకిలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు పటేల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముని విగ్రహా ప్రతిష్ట అయోధ్యలో జరుగుతుండడం దేశానికి శుభసూచకమని అన్నారు.అంతేకాకుండా శ్రీరాముడు అందరివాడని,ఆయనను ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు.అనంతరం శ్రీరాముని అక్షింతలను గ్రామంలోని కొరడి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర గా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో మాటేగాం గ్రామ సర్పంచ్ నల్లోల్ల సుశీల,గ్రామ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బి.లక్ష్మణ్ రావు పటేల్,ఆర్ఎస్ఎస్ నాయకులు సాదుల కృష్ణదాస్,నాగమణి లింగన్న, సరికొండ దామోదర్,రాజులవార్ దిగంబర్,బిజెపి బైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.రాజేశ్వర్ రావు పటేల్,భైంసా మండల మాజీ బిజెపి అధ్యక్షులు మామూళ్ల భోజన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవ్ రావు పటేల్,గ్రామ బిజెపి నాయకులు బి.చంద్రశేఖర్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు శేషనారాయణ,కె.గణేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-డా.పాల్వాయి హరీష్ బాబు**

**చింతలమానేపల్లి, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

మండలం బాబాసాగర్, రవీంద్రనగర్ -2 గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సులో పాల్గొని, ప్రసంగించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఏజెన్సీ గ్రామాలలో గిరిజనేతరులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని, అసెంబ్లీలో ఈ సమస్యను చర్చకు



తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వాన్ని సంప్రదించి గిరిజనేతరులు ఎదుర్కుంటున్న సమస్యల పై అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు., అలాగే బెంగాలీ సోదరులకు ఎస్సీ సర్టిఫికెట్ ఇప్పించేందుకు కృషి చేస్తామని, అలాగే దశల వారీగా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామన్నారు. రూ. 20లక్షలతో జీ పీ భవనం మంజూరు కాగా ఎమ్మెల్యే భూమి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీ శైలం, మండల అధ్యక్షులు రామగొని తిరుపతి గౌడ్, మాజీ బిజెపి నాయకులు ఎల్ములే మల్లయ్య చౌదరి నానయ్య చౌదరి రంగన్న డబ్బుల మురళి నాగపురి మోహన్ సత్పుతే తుకారం పవన్ పురోహిత్, కొంపరి సాయి కృష్ణ చౌదరి నవీన్ చాప్లే సుధాకర్ ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మస్కుర్ అలి, ఎంపీపీ డుబ్బుల నానయ్య, కో- ఆప్షన్ మెంబర్ నాజీం హుస్సేన్, సర్పంచ్లు కత్తెర్ల సుశీల, సుషీల్ కుమార్, చౌదరి నానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవకునికి ఘనంగా సన్మానం

**కుబీర్,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

గత 6 నెలలుగా పట్టు వదలని విక్రమార్కుడిలా అహోర్నిషలు గ్రామంలోని పలు సమస్యలను గుర్తించి కలెక్టర్ స్థాయి అధికారుల వరకు తీసుకువెళుతూ సమస్య పరిష్కారాలకై ఎప్పటికప్పుడు ప్రజాసేవకై ముందుకు వస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మన్ సాప పండరిని పద్మశాలి సంఘం గుర్తించి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుబీర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక గజేంధర్,సభ్యులు సాప పోతన్న,భోజన్న,వాసుదేవ్,హన్మాండ్లు,గంగాధర్,కుల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాప పండరి మాట్లాడుతు ఎన్ని అడ్డంకులు ఎదురైన,ప్రజా సేవకై ముందుండి మరిన్ని అభివృద్ధి పనులకు కృషి చేస్తానని అన్నారు.



# తోషంలో అయోధ్య రాముని అక్షింతల శోభాయాత్ర

**గుడిహత్నూర్: జనవరి 2 మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని తోషం గ్రామంలో మంగళవారం అయోధ్య రామజన్మభూమి క్షేత్ర అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు మండల కేంద్రం నుంచి అక్షింతలతో గ్రామానికి రాగా మహిళలు హారతులతో స్వాగతం పలికారు అనంతరం గ్రామంలో అక్షింతలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు రామ నామాన్ని జపిస్తూ హనుమాన్ చాలీసా పారాయణం చేశారు ఈ గ్రామ ప్రముఖులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# పునరావాస ఇళ్ళ నిర్మాణంలో నాణ్యత లోపం

**- కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**- మైసంపేట గ్రామస్తుల**



**కడెం, జనవరి 02 సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరించి ఉన్న కవ్వాల్ పెద్దపులుల సంరక్షణ కేంద్రాన్ని 2012లో ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది. పెద్దపులుల నివాసానికి అనువైన అటవీ ప్రాంతం ఉందని గుర్తించిన అటవీశాఖ, ఉన్నతాధికారులు పెద్ద పులుల సంఖ్య పెంచేందుకు కావలసిన చర్యలు తీసుకున్నారు . ఈ క్రమంలోనే అడవి జంతువులు తిరిగే ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాలను , మైదాన ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మొదటగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ గ్రామాలను కడెం మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామ శివారులో నూతనంగా పునరావాస గృహాలను నిర్మించి ఇవ్వడానికి అప్పట్లో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సన్నద్ధమైంది. అయితే అందుకు గాను మద్దిపడగ గ్రామ శివారులో 94 ఇల్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. అయితే ఇదే అదునుగా చూసుకొని ఈ 94 ఇల్ల కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి నాసిరకంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు అని మైసం పేట గ్రామస్తులు అంటున్నారు . ప్రస్తుత పరిస్థితుల్లో ఇళ్ళు పూర్తికానున్న నేపథ్యంలో అక్కడక్కడ పగుళ్లు తేలడంతో మైసంపేట గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు.

**అధికారులు స్పందించాలి....**



కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామ శివారులో నిర్మిస్తున్న పునరావాస గృహాల వద్ద నిరసన కార్యక్రమాన్ని మైసంపేట, రాంపూర్ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. తాము అటవీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి రావడానికి సిద్ధమైన నేపథ్యంలో ప్రభుత్వం నిర్మిస్తున్న పునరావాస గృహాల్లో నాణ్యతా లోపం కొట్టోచ్చినట్టు కనపడుతోందని అన్నారు . ఇళ్లకు ప్లాస్టింగ్ వేసే క్రమంలో సిమెంట్ తక్కువ వేశారని , అదేవిధంగా సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం కూడా నాసిరకంగా ఉందని అన్నారు. వెంటనే ఇళ్లను నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని మైసంపేట గ్రామస్తులు కోరారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ముధోల్, జనవరి02 ,సూర్య మేజర్ న్యూస్**





ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. మంగళవారం ముధోల్ మండలంలోని ఎడ్బిడ్,ఎడ్బిడ్ తాండా, బ్రహ్మంగావ్, అష్టా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ పర్యవేక్షించారు. బ్రహ్మంగావ్, అష్టా గ్రామాల్లో తహసీల్దార్ అతికొద్దీన్, ఎడ్బిడ్,ఎడ్బిడ్ తాండా గ్రామాలలో ఎంపీడీఓ సురేష్ బాబు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. దరఖాస్తు దారులకు అభయ హస్తం గ్యారెంటీలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ప్రజా పాలనలో అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు దారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

**కడెం,జనవరి 02, సూర్య మేజర్ న్యూస్**



ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి కుటుంబ యజమాని తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని డిఆర్డిఓ పి డి విజయలక్ష్మి సూచించారు. మంగళవారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమన్ని మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు తో కలిసి డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామా ప్రజల నుండి ఐదు గ్యారంటీల స్కీముల దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబ యజమాని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల కొరకు తప్పకుండా ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్ ఎపీఓ జయదేవ్ ఏఓ సంధ్య గ్రామా ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధి హామీ ప్రజా తనిఖీ



**ఇంద్రవెల్లి, జనవరి 02 సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం డిఆర్డిఓ కిషన్ ఆధ్వర్యంలో ఈజీఎస్ 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుండి మర్చి 2023 వరకూ ఈ జీఎస్ కింద చేపట్టిన ఉపాధి హామీ పనులకు గ్రామంలో క్షేత్రస్థాయిలో సామాజిక బృందం తనిఖీ నిర్వహించారు. ఆ పనులకు ఎంపీపీ శోభాభాయి అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు.ప్రజా వేదికలో సామాజిక తనఖీ బృందం మండలంలోని గ్రామపంచాయతీల వారిగా నివేదికను చదివి వినిపించాగా. మేజర్ గ్రామపంచాయతీ ఇంద్రవెల్లిలో గ్రామసభ నామామాత్రంగా జరిగిందని కాంగ్రెస్ నాయకులు ముకడే ఉత్తం, దత్త మండిపడ్డారు. మాస్టర్ రోల్ లొ సంతకాలు లేకుండా పనులు ఈ, సి చెక్ మేజర్ లేకుండానే అనేక చోట్ల పేమెంట్లు చేశారని అధికారులకు తేల్చి చెప్పారు. ఈజీఎస్ పనుల్లో తప్పులు చెల్లింపులు తేడాలున్న వారికి రికవరికి ఆదేశించారు. కొన్ని పంచాయితీల్లో ఈజిఎస్ పనిచేసే పిల్డ్ అసిస్టెంట్లు మెట్లు ఈజీఎస్ అధికారులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. డీఆర్డివో కు వివరాలతో కూడిన పత్రం అందించారు. ప్రతి పంచాయతీ పనుల్లో చాలావరకు చెల్లింపుల్లో పనుల్లో తేడాలు ఉండడం పై సంబంధిత ఈజీఎస్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వనుండగా సవరణలకు రికవరీలకు ఆదేశించారు. ఈ ప్రజా వేదికలో ఎంపీడీవో పుష్పలత, ఎంపీపీ శోభాబాయి, జెడ్పిటిసి అక్క పుష్పలత, డిఆర్పీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హంపోలి(కె) గ్రామంలో వైభవంగా అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్ర



**భైంసా,జనవరి 02,సూర్యం మేజర్ న్యూస్** భైంసా మండలంలోని హంపోలి(కె) గ్రామంలో బిజెపి బైంసా మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,బైంసా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బి. రాజేశ్వర్ రావు పటేల్,గ్రామ భగత్ సింగ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆదేశానుసారం అయోధ్య రాములోరి అక్షింతలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళలు మంగళహారతులతో అక్షింతలకు ఘనంగా స్వాగతం పలికారు. రామ భక్తుల జైశ్రీరామ్ నామస్మరణతో గ్రామం మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**సిరికొండ ,జనవరి 02, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన కార్య క్రమంలో భాగంగా ప్రజలు అందించే దరఖాస్తులు స్వీకరణలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపిడిఓ సురేష్ సూచించారు మంగళవారం సిరికొండ మండల లోని సుంకిడి గ్రామ పంచాయతీ లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ అనితా రోహిదాస్. ఉపసర్పంచ్ సిడం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి పంటల సాగుకు సమృద్ధిగా నీటి విడుదల

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధ,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో యాసంగి పంటల సాగుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా సమృద్ధిగా సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి నీటి పారుదల శాఖ అధికారులు, ఇంజనీర్లు, తహశిల్దార్లు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి పంటల సాగు కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని దాదాపు 15 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ నెల 6వ తేదీ నుండి సాగునీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 90 రోజుల అరుతడి పంటలకు సాగునీరు అందించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ చెరువులు, బావులు నింపడం జరుగుతుందని, యాసంగికి సాగునీటి సరఫరాలో విద్యుత్ హెచ్చుతగ్గులు, నీటి లీకేజీ సంబంధిత సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డి-30 వరకు ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారబంధీ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని, ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. 90 రోజుల పాటు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సాగునీరు అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి వ్యవసాయ అధికారుల సూచన మేరకు లబ్ది చేకూరే పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం ఎత్తిపోతల పథకం ఈ.ఈ. కె.దశథం, ఎల్లంపల్లి ప్రాజెక్టు డిప్యూటీ ఈ.ఈ. బుచ్చిబాబు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జూనియర్స్ జిల్లా స్థాయి బాల-బాలికల కబడ్డీ జట్లఎంపిక

**ముధోల్, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన గురువారం ముధోల్ లోని రబీంద్రా హైస్కూల్లో జూనియర్స్ జిల్లా బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భూపతి రెడ్డి, సెక్రెటరీ బి.సునీల్, ఆర్గనైజర్ ఎస్. ప్రేమలత ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 11 నుండి14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని 49వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ముధోల్లో జరిపే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పాల్గొనే క్రీడాకారులు 2004 ఫిబ్రవరి తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. అబ్బాయిలు 70 కేజీలు, అమ్మాయిలు 65 కేజీలు బరువు ఉండి ఆధార్ కార్డు, రూ. 100 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకొని ముధోల్లో పిఈటి నవీన్ కు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయగలరని నిర్వాహకులు తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు రబీంద్రా హై స్కూల్ పాఠశాల పిఈటి రామకృష్ణ సెల్ నం, 8096044114, పిఈటి శ్రీకాంత్ సెల్ 7731064952 కి రిపోర్ట్ చేయలని అన్నారు.



# మిషన్ భగీరథ ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధ,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**

మిషన్ భగీరథ ద్వారా నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథలో భాగంగా ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసేందుకు కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 14వ తేదీన నస్పూర్, మంచిర్యాల, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డులకు మిషన్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, అందరి సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు మాట్లాడుతూ గ్రామీణ నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమన్వయంతో ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నామని, అన్ని వార్డులలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటిని అందించడం జరుగుతుందని, పైప్లైన్ లీకేజీలపై ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందని, నస్పూర్ మున్సిపాలిటీలోని 7, 11, 12, 14, 15, 17, 18, 19 వార్డులలో దాదాపు 15 వేల నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నస్పూర్లో సింగరేణి సహకారంతో తడి చెత్త, పొడి చెత్త వేసేందుకు డంపింగ్ యార్డు ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేయాలని, డంపింగ్ యార్డులో ఆధునీకరణ పద్ధతిలో విభాగాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలం రోల్లపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా సంక్షేమ ఫలాలను అందించేందుకు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా పూర్తిస్థాయి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 6 వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 365 గ్రామపంచాయతీలు, 1 పురపాలక సంఘం ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 335 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చర్యలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిడాం దత్తులతో కలిసి ప్రత్యేక అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులకు దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉంచాలని, గ్రామపంచాయతీలు / మున్సిపాలిటీలలో జనాభాకు అనుగుణంగా దరఖాస్తు ఫారములు సరఫరా చేయాలని, ప్రతి ఇంటికి దరఖాస్తుఫారములు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించే ప్రాంతాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, దరఖాస్తుఫారములు నింపడంలో ప్రజలకు అనుమానాలు నివృత్తి చేసేందుకు, అపోహలు తొలగించేందుకు హెల్ప్ డెస్క్ పని చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు పథకాల ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, రేషన్కార్డు మంజూరు కొరకు చేసుకునే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ కొరకు నియమించిన ప్రత్యేక అధికారులు వారి పరిధిలో కార్యక్రమంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు,కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాట్లను పరిశీలించాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించాలని, కార్యక్రమ నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నిర్మల్,జనవరి 02, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఈశ్వరి బ్రహ్మకుమారీస్ నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, విద్యాసాగర్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**పెంబి,జనవరి 2,సూర్య మేజర్ న్యూస్:**

గడిచిన కొన్ని ఏళ్లుగా వికలాంగుల సదరం సర్టిఫికెట్ లు సరిగ్గా అందక పెంబి మండలంలోని అనేక మంది వికలాంగులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు. వికలాంగులకు వారి ధ్రువ పత్రాలను అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. సరైన సమయంలో ధ్రువ పత్రాలు అందక అర్హులైన వికలాంగులు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు కానీ పెన్షన్ ను పొందడం లేదని తెలిపారు. మీ సేవా కేంద్రాలలో వికలాంగులకు సంబంధించిన ధ్రువ పత్రాలను ఆన్లైన్ చేయడం లో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి అర్హత కలిగిన వికలాంగులకు ధ్రువ పత్రాలు మంజూరు చేసి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఆయన వెంట వికలాంగుల మండల అధ్యక్షులు జోగు రమేష్, తదితర బాధిత వికలాంగులు ఉన్నారు.



# ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును తీసుకోవాలి

## కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ,జనవరి 02, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాంద (టి) గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తు దారుల వివరాలను తెలుసుకుంటూ, ప్రజలు రశీదులను జాగ్రత్తగా భద్ర పర్చుకోవాలని అన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పథకాలతో పాటు వచ్చే ఇతర దరఖాస్తులను స్వీకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని సూచించారు. ఈ పర్యటనలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి అయోధ్య రాముడి అక్షంతల వితరణ

**చింతలమానెపల్లి,జనవరి 02, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో అయోధ్య రామ్ లీలా మందిర పూజిత అక్షంతలను భక్తులు గ్రామంలోని ఇంటింటికి వితరణ చేశారు. రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతకంటే ముందు మంగళ హారతులు, డప్పు వాయిద్యాలతో అయోధ్య రాముడు అక్షింతల శోభాయాత్రను వాడ వాడలా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌదరి నానయ్య, రుషీశ్వర్, భక్తులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.



## నేడు మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన

**ముధోల్, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండలంలోని విటోలి గ్రామంలో మహాత్మా బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన– ప్రవచన మహోత్సవ కార్యక్రమాలు బుధవారం జరగనున్నాయని వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంతో పాటు రాజేశ్వర శివలింగ శివాచార్య మహారాజ్ (అహ్మద్ పూర్), గురువర్య ఆచార్య గురురాజ్ మహారాజ్ ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రముఖులు సైతం హాజరవుతున్నట్లు వెల్లడించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉందని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## అర్హులందరూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి

**ముధోల్, జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్,ఎడ్ బిడ్ తండా గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమాలను ముధోల్ ఎంపీడీవో సురేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా లబ్ధిదారుల సౌకర్యార్థం ప్రజాపాలనలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలిసిన శ్రీరాంపూర్ జిఎం సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మంగళవారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్, 2 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తుల స్వీకారాన్ని




మందమర్రి మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ నల్లాల బాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పాల్గొని ధారఖాస్తులను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వంద రోజుల్లో ఆరు గ్యారంటీల ప్రభుత్వ పథకాలను ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ఆరు గ్యారంటీల పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ శేషాద్రి, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సోతుకు సుదర్శన్, గుడ్ల శ్రీను, నర్సోజి, మహంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

**నిర్మల్ ,జనవరి 02,సూర్య మేజర్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని 20వ వార్డు బర్కత్పురలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా దరఖాస్తు స్వీకరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ పూజిత అక్షితల శోభా యాత్ర

**కౌటాల జనవరి 2సూర్య మేజర్ న్యూస్**

శ్రీ రామ జన్మ భూమి ఆయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన పూజిత ఆక్షింతల శోభాయాత్ర. ఎమ్మెల్యే హరీష్ బాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు తలోడి హనుమాన్ ఆలయం నుండి కౌటాల శ్రీ కంకాలమ్మ కేతేశ్వరా ఆలయం వరకు పల్లకి ,శ్రీరామ విగ్రహంతో భక్తులకు పులిహొర పంపిణీ చేస్తూ శోభాయాత్ర మంగళవారం నిర్వహించారు మండలం లోని అన్ని గ్రామాలలో నుండి శ్రీ రామ భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శోభా యాత్ర అనంతరం ప్రతి గ్రామానికి ఆక్షింతలు వితరణ ( పంచి ఇవ్వడం) జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం..పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి

**పెంబి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్:**

అర్హులైన వారందరు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రజా పాలన ప్రత్యేక అధికారి అంబాజీ అన్నారు. మంగళవారం పెంబి మండలంలోని తాటిగూడ, పుల్గం పాండ్రి, దొందారి, గుమ్మేనా,ఎంగ్లాపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి పర్యవేక్షించారు. ఆయా గ్రామాలనుండి మొత్తం 558 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, ఎంపీవో రత్నాకర్,ఐకేపీ ఏపీఎం గంగారెడ్డి, ఎఈఓ రాజకుమార్, ఆయా గ్రామాల సర్పంచ్ లు కార్యదర్శిలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన జీఎం



**మందమర్రి టౌన్, 2 జనవరి, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని సింగరేణి కేకే ఓసి కి సంబంధించిన భూ అనుమతులు, భూసేకరణ సమస్యలపై పరిష్కారం చూపాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ సభావాత్ మోతిలాల్ ను కలిసిన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జీఎం ఏ.మనోహర్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం మందమర్రిలోని సింగరేణి కేకే ఓసి కి సంబంధించిన భూ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయుటకు సహకరించాలని కలెక్టర్ ను జీఎం కోరగా, సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సత్వరమైన పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## ఇప్పటివరకు దరఖాస్తులు చెయ్యని వారి ఇంటికి అధికారులు వెళ్లాలి.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి




**రామకృష్ణాపూర్, జనవరి 02, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తు స్వీకరణలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ 16 వ వార్డులో గల స్థానిక టాగూర్ స్టేడియంలో మంగళవారం అధికారులతో కలిసి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభయహస్తం ధరఖాస్తులు అందరూ చేసుకునేల చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలియజేశారు, ఇప్పటివరకు దరఖాస్తులు చెయ్యని వారి ఇంటికి అధికారులు వెళ్లాలి, ఫోన్ చేసి మాట్లాడండి, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలియజేశారు, అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కీ 10 లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాము, అయిదు లక్షల రూపాయల తో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది తప్పకుండా అమలు చేస్తాము అని తెలియజేశారు ఈ సందర్భంగా అభయ హస్తం ధరఖాస్తులను స్వయంగా స్వీకరించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషద్రి, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ మేనేజర్ నాగరాజు, వివిధ వార్డు కౌన్సిలర్లు, పలువురు అధికారులు,టిపిసిసి కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, అబ్దుల్ అజీజ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

**బెల్లంపల్లి జనవరి 2 సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పలు వార్డ్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో బెల్లంపల్లి అభివృద్ధి చెందుతుందని అందుకే. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చ్టేయడం జరిగిందని వారు అన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకు కాంగ్రెస్ పార్టీకి నమ్మి వచ్చిన కౌన్సిలర్లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నీలి కృష్ణ 32 వార్డ్, కెంశెట్టీ శ్రీను 28 వార్డు బెల్లంపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ మనోహర్ , రాములు నాయక్ , గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం, 2 జనవరి 2024

# టిజిబి దిశ యాప్ ద్వారా ఇంటివద్దనుండి జమ ఖాతాను తెరుచు కోవచ్చు






**కౌటాల జనవరి 2 సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కౌటాల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమం గుండాయిపేట్ గ్రామంలో మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 18 నుండి 70 సంవత్సరాల వయస్సు కలవారికి సంవత్సరానికి ?20 రూపాయలు చెల్లించటం వలన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఉంటుందని తెలియజేశారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా 18 నుండి 50 సంవత్సరాల వయసు గలవారు సంవత్సరానికి ?436 చెల్లించడం ద్వారా రెండు లక్షల సాధారణ బీమా ప్రయోజనం పొందగలరని తెలిపారు. ఇంకా ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ 18 నుండి 65 సంవత్సరాల వయస్సు కలవారు సంవత్సరానికి ?1000 కట్టినవారికి 20 లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. అలాగే అటల్ పెన్షన్ యోజన ద్వారా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు గలవారు నెలవారీ లేదా త్రైమాసిక లేదా అర్ధవార్షిక వాయిదాలలో తగు మొత్తం ప్రీమియం కట్టడం వలన 60 సంవత్సరాలు నిండిన నుండి చనిపోయే వరకు ప్రతి నెల వెయ్యి నుండి 5000 వరకు పెన్షన్ వస్తుందని తెలిపారు. అలాగే ఆ వ్యక్తి మరణించిన తర్వాత వారి జీవిత భాగస్వామికి అంతే మొత్తం పెన్షన్ వస్తుందని తెలిపారు. భార్యాభర్తలు ఇద్దరు చనిపోయిన తర్వాత వారసులకు లక్ష 70 వేల నుండి 8 లక్షల 50 వేల వరకు లభిస్తుందని తెలిపారు. పి ఎం జె డి వై జమ ఖాతా ఉన్నవారు ఏటీఎం కార్డు ద్వారా 45 రోజులలో కనీసం ఒక్క లావాదేవి అయినా జరిపినవారికి ప్రమాదవశాత్తు మరణించిన యెడల రెండు లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. ఫోన్ ద్వారా మొబైల్ బ్యాంకింగ్, రూపే కార్డు ద్వారా యూపీఐ లావాదేవీలు, ఆధార్ అనుసంధానం చేసుకుని వేలిముద్ర వేసి సిఎస్పి సెంటర్ల ద్వారా డబ్బులు తీసుకోవచ్చు, జమ చేసుకోవచ్చు అని తెలిపారు. వీటికి సంబంధించిన పిన్ను నంబర్లు ఎవరికి తెలియజేయవద్దని తెలిపారు. టీజీబి దిశ యాప్ ద్వారా ఇంటివద్దనుండే జమ ఖాతాను తీసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ తెలియజేయకూడదని తెలిపారు. వ్యవసాయదారులకు పంట రుణము సంవత్సరము లోపు చెల్లించిన యెడల కేవలం ఏడు శాతం వడ్డీ ఉంటుందని, నాబార్డ్ ద్వారా మూడు శాతం వడ్డీ రాయితీ కూడా లభిస్తుందని తెలిపారు. సంవత్సరం తర్వాత కట్టిన యెడల 12.50% నుండి 14% వరకు వడ్డీ రేటు ఉంటుందని కావున రైతులందరూ తమ తమ రుణాలను సకాలంలో చెల్లించుకుని తక్కువ వడ్డీ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా జరిగే మోసాల గురించి తెలియజేస్తూ జాగరూకత అవసరమని తెలుపడం జరిగింది. మహిళా సంఘాలకు అర్హతను బట్టి 20 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుందని, అలా రుణం తీసుకున్న మహిళా సంఘాలు ప్రతినెల సక్రమంగా కిస్తులు కట్టుకొని ఆర్థిక ప్రగతిని సాధించి ఇతర రుణ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. రెండుసార్లు రుణము సక్రమంగా చెల్లించిన మహిళా సంఘాల సభ్యులకు మహిళా ముద్ర యోజన పథకం కింద ప్రతి మహిళకు 25 వేల రూపాయల వరకు వృత్తి, వ్యాపారాలు చేసుకొనుటకు గాను రుణము అదనంగా లభిస్తుందని ఈ రుణాన్ని అందరూ వినియోగించుకొని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. బ్యాంకు ఖాతాదారులు తమ తమ ఆదాయాలను అధిక వడ్డీ ఆశ చూపి మోసపుచ్చే ప్రైవేటు వ్యక్తుల బారిన పడవద్దని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖలో దాచుకొని తమ పొదుపు మొత్తాలకు తగువడ్డీని, అధిక భద్రతను పొందగలరని తెలియజేశారు. ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ ద్వారా దాని సభ్యులైన రాఘవేంద్ర కళాజాత కార్యక్రమం ద్వారా మేజిక్ షో తో బ్యాంకు పథకాల గురించి అద్భుతంగా తెలియజేయడం గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి ముగ్ధులవడం సంతోషించదగిన పరిణామం. ఇంకా ఈ కార్యక్రమంలో కౌటాల శాఖ అకౌంటెంట్ రాజేష్, ఉప సర్పంచ్ లహంచ్ , కారోబార్ బణీత్ , మహిళా సంఘాల సిఏ శంకర్ , సిఎస్పి ప్రకాష్ , ఎల్లాకర్ సంతోష్, తుకారాం, అశోక్, శ్యామ్ రావు, దాదాజీ, ఆనందరావు, ఆబాజీ, బాలాజీ ఇంకా రైతులు మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు బ్యాంక్ ఎకౌంట్ ద్వారా డబ్బులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**రామకృష్ణాపూర్, జనవరి 02, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ఏర్పడి దాదాపుగా 8 సంవత్సరాలవుతుంది కానీ ఇప్పటికీ పెన్షన్ తీసుకోవలసిన వృద్ధులు వితంతువులు వికలాంగులు పోస్ట్ ఆఫీస్ కి వెళ్లాల్సిన పరిస్థితి మారలేదు అని అమ్మ దివ్యాంగుల సంక్షేమ అధ్యక్షుడు పి రవి అన్నారు, మంగళవారం ప్రజా పాలనలో భాగంగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం కు విచ్చేసిన సందర్భంగా ఆసరా పెన్షన్లు బ్యాంక్ ఎకౌంట్ ద్వారా ఇప్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన చుట్టుపక్కల గ్రామాల్లో ఇతర మున్సిపాలిటీలో వృద్ధుల దివ్యాంగుల పెన్షన్లు ప్రతినెల బ్యాంక్ అకౌంట్లో జమ అవుతున్నాయి, కానీ మన క్యాతనపల్లి మున్సిపాలిటీలో మాత్రం పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ డబ్బులు ఇవ్వడం జరుగుతుంది, కానీ పోస్ట్ ఆఫీస్ ద్వారం ఎత్తుగా ఉండటంతో ఎత్తుగా ఉన్న మెట్లు ఎక్కడానికి వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని అన్నారు, కావున మా పెన్షన్లు ఎకౌంట్లో పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరడం జరిగింది,



వీరి సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని వీరికి హామీ ఇవ్వడం జరిగింది, దీనిలో అమ్మ దివ్యాంగుల సంక్షేమ అధ్యక్షుడు పి. రవి, మరో పట్టణ అధ్యక్షుడు నరేష్, కార్యదర్శిలు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, లతా, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు నాతరి స్వామి

**బెల్లంపల్లి, జనవరి 2, సూర్యా మేజర్ న్యూస్ :**
బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం “పెర్కపల్లి” గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభ, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరుగుతున్నటువంటి ఈ సభకి ముఖ్య అతిథులుగా హాజరైన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ,



మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగతి సత్యనారాయణ, పెర్కపల్లి ఉప సర్పంచ్ బొలిశెట్టి సుధాకర్ ,ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై, ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల కోసం గ్రామస్తులు అందరికీ వివరిస్తూ అర్హత కలిగిన గ్రామస్తులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అందరు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అందరిని కోరడం జరిగింది, అదేవిధంగా ప్రజలందరికీ 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను పంచాయతీ సెక్రెటరీ అందరికీ అందించాలని దరఖాస్తులు వ్రాయడానికి గ్రామంలో చదువుకున్న వారి సహాయం తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే వివేక్ ను సన్మానించిన మందమర్రి గౌడ సంఘం నాయకులు

**మందమర్రి టౌన్, 2 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజా పాలన కార్యక్రమ పర్యటనలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం మందమర్రికి విచ్చేసిన సందర్భంగా గౌడ సంఘం నాయకులు శాలువా పూలమాలతో



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దూలం కనుకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేష్ గౌడ్, కత్తి నర్సాగౌడ్, సుదగోని రవీందర్ గౌడ్, గొడిశెల శంకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, దూలం రవీందర్ గౌడ్, రాజయ్య గౌడ్, సౌర్ల వెంకాగౌడ్, రాజ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్, సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లు లో16 రూపాయలు కాచేస్తున్న బీపీఎం

**వేమనపల్లి, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
వేమనపల్లి మండలంలోని ఆసరా పింఛన్ పోస్ట్ ఆఫీస్ ద్వారా వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న క్రమంలో 2016 రూపాయలు ఇవ్వాలి కానీ వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన బిపిఎం 16 రూపాయలను కాల్ చేస్తుందని ముంగనపల్లి గ్రామానికి చెందిన ఎనగంటి రాజిరెడ్డి ఆసరా పింఛన్ తీసుకోవడానికి పోస్ట్ ఆఫీస్ కి వచ్చిన అతనికి రెండు వేల రూపాయలు మాత్రమే మూడు నెలల నుండి ఇస్తుందని మంగళవారం తెలిపారు. మంగళపల్లి రాజారం గుడ్డు గూడెం వేమనపల్లి దస్నాపూర్ కొత్తపల్లి గ్రామాలకు చెందిన పింఛన్దారులు సుమారుగా 2000 మంది ఉంటే వారి వద్ద నుండి ఒకరికి 16 చొప్పున మూడు నెలలకు 48 రూపాయలు అదే 2000 మందికి 96 వేల రూపాయలు మూడు నెలలకు అవుతుందని పింఛన్దారులు ఆవేదన చెందుతున్నారు ఇంత పెద్ద మొత్తంలో పింఛన్దారులకు అన్యాయం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పింఛన్దారులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిపిఎం పైన చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు బిపిఎం లో వివరణ కోరగా ఇంతకుముందు ఉన్న బీపీఎంలు అదేవిధంగా ఇచ్చారు మేము కూడా అదే విధంగా ఇస్తున్నాము ఏం చేసుకుంటారు చేసుకోండని తెగేసి చెప్పడం జరిగింది.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు, మ్యాథ్స్ ఒలంపియాడ్ టాపర్ లకు ఘన సన్మానం

**నిర్మల్, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
విద్యార్థులకు విద్యతో పాటు వినోదం చాలా అవసరమని తద్వారా విజయాలను సులువుగా నమోదు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక ఆదర్శ నగర్ లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేడుకగా సాంప్రదాయబద్ధంగా "అల్ఫోర్స్ నూతన సంవత్సర వేడుకలకు" మరియు ఆల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ టాపర్ల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసారు మరియు భారతదేశ గొప్ప శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించి వాటిని అమలుపర్చే విధంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యార్థులు సైతం కళల విశిష్టతను పరిగణలోనికి తీసుకోని వాటి పట్ల కూడా శ్రద్ధ వహించి అపూర్వ విజయాలను కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని మరియు వారు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించి అద్భుతాలు సృష్టించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక ఆదర్శ్ నగర్ లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసినటువంటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు భారతదేశ గొప్ప శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. రామనుజన్ గారు వారికి విద్యను భోదించిన గురువైన లిటిల్డ్ మరియు హార్డి గార్లకే గణిత శాస్త్రంలోని







నూతన విషయాలను తెలిపి గొప్ప మేధావి అని అనిపించుకున్నారని గుర్తు చేశారు. వారి సేవలను దృష్టిలో పెట్టుకొని మరియు స్ఫూర్తిదాయకంగా ప్రతి సం?లాగే ఈ సం? కూడా అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్లు చాలా ఘనంగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. విభిన్నంగా ఈ సం? ఫలితాలను జోన్ల వారిగా ప్రకటించడం జరిగినదని చెప్పారు. ఈ సం? అనుహ్య స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లాలో నిర్వహింపబడిన ఈ ఒలంపియాడ్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు నేడు నగదు పారితోషకం, సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెలెన్స్ తో పాటు జ్ఞాపికలను ప్రదానం చేసినట్టు తెలిపారు. ప్రథమ బహుమతి: రూ? 5,000, ద్వితీయ బహుమతి: రూ? 3,000 మరియు తృతీయ బహుమతిః: రూ 2,000, 8వ తరగతి: అలినా నాజ్ మరియు సయ్యద్ మిస్బా ఫాతిమా 10వ తరగతి: కె. నాగ చైతన్య మరియు ముజఫ్ఫార్ అహ్మద్ ఖాన్ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు చాలా ఆకర్షింపచేశాయి చేసిప జబర్దస్త్ అలరించింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన పలువురికి సన్మానం

**నిర్మల్, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ డిఎంహెచ్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన, స్థాన చలనం అయిన



పలువురిని జిల్లా మెడికల్ ఆఫీసర్ ధన్ రాజ్ మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వారిని అభినందించి సేవలను కొనియాడారు. ఇందులో భీమేష్, రవి, విక్రమ్, వేణుగోపాల్, ఆఫీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఈశ్వరి బ్రహ్మకుమారీస్ నూతన



సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, విద్యాసాగర్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**నిర్మల్ జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు కౌన్సిలర్ లు మంగళవారం వినతి పత్రం





అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌన్సిల్ తీర్మానం లేకుండా కోట్ల రూపాయలు ఖర్చు చేసారని ఆరోపించారు. మునిసిపల్ చైర్మన్, కమిషనర్ కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పార్టీలకతీతంగా అవినీతిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర

**లక్షెటిపేట, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని కొత్తూరు. వెంకట్రావుపేట్ గ్రామంలో భారత్



వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం. నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర. కేంద్ర ప్రభుత్వం పథకాలు ఆయుష్మాన్ భారత్. గరీబ్ కళ్యాణ్ యోజన. ఉజ్వల యోజన. కిషన్ సమ్మన్ నిధి జీవనజ్యోతి బీమా లతోపాటు దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతినకీ. పేద ప్రజలకు అభివృద్ధి కొరకే పెడుతున్న పథకాల గురించి. ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్. శ్రీనివాస్. పంచాయతీ సెక్రెటరీ. రాజేష్. మల్లేష్. గుండ బుచ్చన్న. తగరపు గంగన్న. తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుదర్శన యాగం

**నిర్మల్, జనవరి 2, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవరకోట దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని మంగళవారం



సుదర్శన యాగం వైభవంగా నిర్వహించారు. భీమవరం నుండి వచ్చిన చిన్న జీయర్ స్వామి శిష్యులు ఈ యాగం జరిపారు యాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఇంచార్జ్ ఈఓ రవి కిషన్ గౌడ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.